నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 07 | సోమవారం, 08 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-



వాస్తవ తెలంగాణ

విలేఖరులు కావలెను

call:8499902850


# గోదావరి నీళ్లపై.. కుట్రలు!



## తెలంగాణకు ఎడతెగని గోస

### నల్లమల సాగర్‌తో పెను ముప్పు

- అది ఒప్పుకుంటే నదీ జలాలపై రాజీ పడడమే
- ఉమ్మడి రాష్ట్రంలో నష్టం జరిగిందంటే అక్కడి పాలకులు కారణం
- తెలంగాణ రాష్ట్రంలోనూ నష్టపోవడం అంటే ఏంఅనాలి
- అప్పుడు బనకచర్ల.. ఇప్పుడు నల్లమల సాగర్
- తెలంగాణ నీళ్ల కోసం ఏపీ ఆడుతున్న నాటకాలు
- అన్యాయం జరిగేలా మూడో ప్రత్యామ్నాయం చూస్తున్నారు
- తెలంగాణ భవన్‌లో ఏపీ జలదోపిడీని వివరించిన హరీష్‌రావు

4

గోదావరి నల్లమల సాగర్‌కు పాలమూరు రంగారెడ్డికి లింక్ పెట్టడమంటే.. తెలంగాణ రాష్ట్రానికి ట్రిబ్యునల్ ద్వారా లభించిన నదీ జలాలపై రాజీపడటమే అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ పాలకులు కృష్ణా జలాలను బనకచర్ల రూపంలో కృష్ణార్పణం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు గోదావరి జలాలపై ద్రోహం తలపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో నష్టం జరిగిందంటే అక్కడి నేతలే పాలకులుగా ఉన్నారని తెలిపారు. కానీ, స్వరాష్ట్రంలో పాలకుల చేతిలో అన్యాయం జరిగితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిబనకచర్ల అని ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టిందని తెలిపారు. ఆ కుట్రలను బయటపెట్టిందే బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు.

## బాబు కళ్లల్లో ఆనందం కోసమే

4

### తెలంగాణకు రేవంత్ ద్రోహం

### సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ధ్వజం

ఏపీ సీఎం చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. "నీ గురువు కోసం తెలంగాణకు ద్రోహం చేస్తున్నావు" అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ మండిపడ్డారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు



**వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం పరిశీలించారు.

**నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి**

నాణ్యతతో వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

**ఆలోచనే ఒక పెట్టుబడి!**

విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ?లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ కు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, టి డబ్ల్యూ ఐ డి సి ఈఈ జనగాం బుగ్గయ్య, డి ఈ నాగేశ్వర చారి, మండల తహసిల్దార్ చల్లూరి సుధాకర్, ఏఈ బోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, గోవిందాపురం ఎల్, లక్ష్మీపురం సర్పంచులు మందా కరుణ, మర్రి సిలువ, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


# మోడీ..గద్దె దిగు

**రంగారెడ్డి వాస్తవ తెలంగాణ** మోడీ గద్దె దిగితే రాహుల్ గాంధీ ప్రధానిని చేసి, రాష్ట్రానికి అవసరమైన అనుమతులన్నీ తెచ్చుకుంటామని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారంనాడాయన కోహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్, రిజిస్ట్రేషన్ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ



సభలో మాట్లాడారు. రాహుల్ ప్రధాని అయితే రాష్ట్రంలో పండిన ధాన్యం ప్రతి గింజను కేంద్రంతో కొనిపిస్తానని చెప్పారు. మెట్రో విస్తరణకు అనుమతులు, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తామన్నారు. కేంద్రం ఈనెల 15లోపు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్న తర్వాత దాని సంగతి ఏంటో చూస్తామని హెచ్చరించారు. ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్టుకు ఎలా నిధులు ఇవ్వరో చూస్తానన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఉందని భయపెట్టాలని చూస్తే భయపడేది లేదనీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని పొలిమేరలు కూడా దాటనివ్వమని హెచ్చరించారు. బీజేపీలోని గుండు ,అరగుండు ఏమోమో మాట్లాడుతున్నారనీ, అందరికీ సమాధానం చెప్తానని అన్నారు. కేంద్రంతో సత్సంసంబంధాలు పెట్టుకుని రావాల్సిన నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామనీ, ఈ దశలో ఫాంహౌజ్ నాయకుడు కాళ్లలో కట్టెలు పెట్టె పనులు చేస్తున్నాడని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా రైతులు కష్టపడి హైదరాబాద్ ప్రజలకు పండ్లు ,కూరగాయలు, పాలు అందించేవారనీ, రియల్ ఎస్టేట్ పెరిగి ఇప్పుడు వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారిందనీ, ఇప్పుడు నగర ప్రజల అవసరాలను తీర్చలేకపోతున్నామన్నారు. అందుకే 240 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్ మార్కెట్ ను ఏర్పాటు చేశామన్నారు. మన రైతులు వరి, మొక్క జొన్న, పత్తి, మిర్చి లాంటి పంటలను మాత్రమే పండిస్తున్నారనీ, మోదీ ప్రభుత్వ హయాంలో కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు భారత్ ఫ్యూచర్ సిటీ ని రద్దు చేస్తామంటున్నారనీ, రీజనల్ రింగ్ రోడ్డు, వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు, తుమ్మిడిహట్టిని నిర్మించొద్దని అంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేస్తామం టున్నా ఇలాంటి అష్టదరిద్రులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. డిసెంబర్ నుంచే ఫ్రూట్ మార్కెట్ లో కార్యకలాపాలు ప్రారంభం కావాలనీ, రెండేళ్లలో ఫ్రూట్ మార్కెట్. నిర్మాణం పూర్తి కావాలని చెప్పారు. దీనికోసం నిధులను గ్రీన్ ఛానల్ లో ఇస్తామన్నారు. కోట్లాది రూపాయల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కనీస సౌకర్యాలు కూడా లేవనీ, ఆ శాఖ ద్వారా ఏటా రూ. 15 వేల కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. ఏ ఊళ్లో వడ్లు పండినా కాళేశ్వరం నీళ్లే అని చెప్పుకున్నారనీ, ఇప్పుడు అక్కడి నుంచి చుక్క నీరు రాకున్నా రికార్డు స్థాయిలో వరి పండించామని తెలిపారు. 'కూలేశ్వరం' కట్టిన వాళ్లకు అదే గోదావరిలో వాళ్లకు తద్దిన్నం పెట్టాలా లేదా అని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల పైన హరీశ్‌రావు చాలా సలహాలు ఇస్తున్నాడనీ, ఆ సలహాల వల్లే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. మోడీ, కేసీఆర్‌లు దశాబ్ద కాలంలో శతాబ్దానికి సరిపోయే విధ్వంసం చేశారని విమర్శించారు. తాను ఫామ్ హౌస్ లో పడుకున్న కేడీతోనైనా, ఢిల్లీలో ఉన్న మోడీతోనైనా కొట్లాడుతాననీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు.

# పవన్ చుట్టూ.. పొలిట్రిక్స్!



- హీటెక్కించిన జాగీర్
- హై డ్రామాను తలపించిన సరికొత్త ఎపిసోడ్
- పవన్ టార్గెట్‌గా మంత్రులు, నేతల అటాక్
- అంతే దీటుగా సమాధానమిచ్చిన జనసేనాని
- తెలంగాణ, కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం
- కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగానే పవన్ దూకుడు
- పవన్ కళ్యాణ్‌పై కేటీఆర్ సాఫ్ట్ కార్నర్
- తెలంగాణ వ్యతిరేకిగా పవన్‌ను ముద్రవేసే కుట్రలు
- ఇదంతా జీహెచ్ఎంసీ, వచ్చే ఎన్నికల కోసమేనా?

3

హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. **వాస్తవ తెలంగాణ**

# ఘనంగా మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు -పలు చోట్ల సేవా కార్యక్రమాలతో వేడుకలు






**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఆదివారం పలు చోట్ల ఘనంగా జరిగాయి. వివిధ జిల్లాలలో ఫెడరేషన్ నాయకులు కేక్ కట్ చేసి, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలు, అనాథలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు.



**హైదరాబాద్ లో ఘనంగా వేడుకలు** జర్నలిస్టు ఉద్యమ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని శాంతినికేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల సంస్థలో ఆయన స్వయంగా వెళ్ళి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాలేశ్వర్, జర్నలిస్టులు యర్రమిల్లి రామారావు, అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, ఏవీఎన్ టీవీ కార్యాలయంలో సిబ్బంది సోమయ్య చే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి ప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వైజీఎస్ రామారావు తదితరులు మామిడి సోమయ్య కు శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లిబర్టీలోని కార్యాలయంలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సోమయ్యతో కేట్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ రవి కుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,ఎస్ 9 రవికుమార్, సంతోష్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సోమయ్య కు శాలువాలు, బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఖమ్మంలో....** ఖమ్మంలో జర్నలిస్టు నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం కుసుమ గార్డెన్స్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేటలో...** సూర్యాపేటలో మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, నందిపాటి సైదులు పాల్గొన్నారు.

**కరీంనగర్ జిల్లాలో...** కరీంనగర్ జిల్లాలో జమ్మికుంటలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం బొమ్మల గుడి వద్ద భక్తులకు,పేదలకు అన్నదానం చేశారు.

**మంచిర్యాలలో...** టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీసీలోని శ్రీసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్ ,జాతీయ కౌన్సిల్ సభ్యులు శానగోండ శ్రీనాథ్, సభ్యులు సతీష్ నౌండ్ల సతీష్ ,ప్రవీణ్ కుమార్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆసీఫాబాద్ జిల్లాలో...** కొమురం భీమ్ ఆసీఫాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లో కేక్ కట్ చేస వేడుకలు జరిపారు. జిల్లా అధ్యక్షుడు వడ్నాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ జిల్లాలో...** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచం మైదాన్ లేబర్ అడ్డాలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్, ఉపాధ్యక్షుడు వెల్డి రాజేందర్, సహాయ కార్యదర్శి రాంపల్లి శ్రీనివాసచారి, సభ్యుడు పెండేల శీను, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో ఘనంగా జెడ్పీహెచ్ఎస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల (1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం నాడు స్థానిక జులకంటి కిష్టారెడ్డి గార్డెన్ లో అత్యంత వైభవంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత సహాధ్యాయులంతా ఒకే వేదికపైకి చేరడంతో ఫంక్షన్ హాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, తమ చిన్ననాటి ముచ్చట్లను, పాఠశాల పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విభిన్న రంగాలలో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న తమ తోటి మిత్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించుకున్నారు. దేశ సేవకులకు ఘన సన్మానం: దేశ రక్షణలో భాగస్వాములై ఆర్మీలో విశేష సేవలందించిన పూర్వ విద్యార్థులను ఈ సమావేశంలో సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు. బుల్కాపూర్ గ్రామానికి చెందిన పుష్పాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి గూడ గ్రామానికి చెందిన సత్యనారాయణ ఆర్మీ జవాన్లుగా దేశానికి వారు చేసిన సేవలను



కొనియాడుతూ, వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదేవిదంగా విద్య,పోలీస్, ప్రభుత్వ, న్యాయ, జర్నలిజం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, సినీ రంగాల్లో స్థిర పడ్డ వారి సేవలను సమావేశంలో కొనియాడారు. వచ్చే నెల 5న గురుపూజోత్సవం ఆత్మీయ సమ్మేళనం: సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ రాబోయే వచ్చే నెల (జూలై) 5వ తేదీన తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను (ఉపాధ్యాయులను) ఘనంగా సన్మానించేందుకు భారీ ఎత్తున 'గురుపూజోత్సవ ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ కోసం సలీమ్ పాషా పలు కమిటీలను ప్రకటించారు.ముఖ్య కార్యక్రమ నిర్వహణ కమిటీలో శ్రీనివాస్ గౌడ్, రాంచందర్ గౌడ్, సంతోష్ గుప్తా, హమీద్ బేగ్, కాశీనాథ్, మధు, వినోద్ కుమార్, కే గోపాల్, ఫుడ్ కమిటీ లో నిసార్, పుష్పాల్ రెడ్డి, స్టేజి, అలంకరణ కమిటీలో బాలు మహేందర్, మధు,మల్లేష్, కాశినాథ్, ఉపాధ్యాయుల ఆహ్వాన కమిటీ లో శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాణిక్యం, సుధాకర్, చలపతి, సహచరుల ఆహ్వాన సంఘం కమిటీ లో హమీద్ బేగ్, భూపాల్, ఏక్బాల్, ప్రకాష్, రమేష్, వెంకటేష్,ఆర్థిక కమిటీ లో వినోద్ కుమార్, సంతోష్ గుప్తా, సుమంత్, నరేందర్ రెడ్డి, లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో 1995-96 ఎస్ ఎస్ సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.అంతకుముందు మృతి చెందిన పలువురికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి... లేకపోతే బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది!

## కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయంపై కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** సామాన్య ప్రజలపై మరోసారి భారాన్ని మోపుతూ వంట గ్యాస్ ధరలను పెంచిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్రంగా ఖండిస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేవలం మూడు నెలల వ్యవధిలోనే వంట గ్యాస్ ధరలను పదేపదే పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని మరింత పెంచిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో గ్యాస్ ధరల పెంపు ప్రజల వంటింటిపై మరో పెద్ద దెబ్బగా మారిందన్నారు.

**ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన**

బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తూ, సామాన్య ప్రజల జీవితాలను భారంగా మారుస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి, ధరల పెంపులతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం బాధ్యతారాహిత్య పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. "వంట గ్యాస్ విలాస వస్తువు కాదు... ప్రతి ఇంటి అవసరం. ప్రజల కష్టాలను అర్థం చేసుకోకుండా ధరలు పెంచడం అమానుషం. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతుంది" అని వీరారెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆత్మ గౌరవ సభ కి" విచ్చేసిన బిఆర్ఎస్ నాయకులు..







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆత్మ గౌరవ సభ" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా కష్టపడి పనిచేస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలని కొనియాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య భద్రత, ప్రమాద బీమా, పిల్లల విద్య, వృద్ధాప్య పెన్షన్లు, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాలను కోరారు. డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ వారికి గౌరవం ఇవ్వాలని పిలుపునిచ్చారు. సూరారం మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర వేసే కుట్ర

కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కళ్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్టకుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువుగా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారని కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతిస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చని రాజకీయ పరిశీలకులు, మేధావులు చెబుతున్నారు.

# పవన్ చుట్టూ.. పాలిట్రిక్స్!

## హీటెక్కించిన జాగీర్.. హై డ్రామాను తలపించిన సరికొత్త ఎపిసోడ్

### పవన్ టార్గెట్‌గా మంత్రులు, నేతల అటాక్

- అంతే దీటుగా సమాధానమిచ్చిన జనసేనాని
- తెలంగాణ, కేసీఆర్ అంటే ఎనలేని అభిమానం
- కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగానే పవన్ దూకుడు
- పవన్ కళ్యాణ్‌పై కేటీఆర్ సాఫ్ట్ కార్నర్
- తెలంగాణ వ్యతిరేకిగా పవన్‌ను ముద్రవేసే కుట్రలు
- ఇదంతా జీహెచ్ఎంసీ, వచ్చే ఎన్నికల కోసమేనా?

హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకి గా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోందని పొలిటికల్ అనలిస్టులు చెబుతున్నారు. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కళ్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతుండడమే దీనికి కారణంగా తెలుస్తోంది.

ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దీనికి తగ్గట్టుగానే కేటీఆర్.. పవన్ కళ్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కళ్యాణ్‌పై బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయనేది కూడా అనలిస్టులు స్పష్టం చేస్తున్నారు. అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకురావడం రాజకీయ ఎత్తుగడలో భాగంగా తెలుస్తోంది.

**కేసీఆర్ అంటే పవన్‌కు ఎలనేని అభిమానం..**




### హై రైజ్‌లో పవన్ గ్రాఫ్..

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కళ్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మకాపు సామాజిక వర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది.

### రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే.. సరికొత్త త్రిపాత్రాభినయం

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి ఇతర పార్టీలు జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం అన్నది కూడా కొంతమంది సీనియర్ లీడర్ల నుంచి వినిపిస్తోంది. ఏది ఏమైనప్పటికీ, పవన్ కళ్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు చూస్తుంటే.. ముమ్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.



### రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే..

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ + బీఆర్ఎస్ + జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీజనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం అన్నది కూడా కొంతమంది సీనియర్ లీడర్ల నుంచి వినిపిస్తోంది. ఏది ఏమైనప్పటికీ, పవన్ కళ్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే,ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు చూస్తుంటే.. ముమ్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.



# గోదావరి నీళ్లపై.. కుట్రలు!

## తెలంగాణకు ఎడతెగని గోస

- నల్లమల సాగర్‌తో పెను ముప్పు
- అది ఒప్పుకుంటే నదీ జలాలపై రాజీ పడడమే
- ఉమ్మడి రాష్ట్రంలో నష్టం జరిగిందంటే అక్కడి పాలకులు కారణం
- తెలంగాణ రాష్ట్రంలోనూ నష్టపోవడం అంటే ఏం అనాలి
- అప్పుడు బనకచర్ల.. ఇప్పుడు నల్లమల సాగర్
- తెలంగాణ నీళ్ల కోసం ఏపీ ఆడుతున్న నాటకాలు
- అన్యాయం జరిగేలా మూడో ప్రత్యామ్నాయం చూస్తున్నారు
- తెలంగాణ భవన్‌లో ఏపీ జలదోపిడీని వివరించిన హరీష్‌రావు

గోదావరినల్లమల సాగర్‌కు పాలమూరు రంగారెడ్డికి లింక్ పెట్టడమంటే.. తెలంగాణ రాష్ట్రానికి ట్రిబ్యునల్ ద్వారా లభించిన నదీ జలాలపై రాజీపడటమే అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. కాంగ్రెస్ పాలకులు కృష్ణా జలాలను బనకచర్ల రూపంలో కృష్ణార్పణం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు గోదావరి జలాలపై ద్రోహం తలపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో నష్టం జరిగిందంటే అక్కడి నేతలే పాలకులుగా ఉన్నారని తెలిపారు. కానీ, స్వరాష్ట్రంలో పాలకుల చేతిలో అన్యాయం జరిగితే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిబనకచర్ల అని ఏపీ ప్రభుత్వం మొదలుపెట్టిందని తెలిపారు. ఆ కుట్రలను బయటపెట్టిందే బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. పోలవరం బనకచర్లతో అన్యాయం జరుగుతుందని ప్రశ్నించామని తెలిపారు. గోదావరి జలాలను కృష్ణా పరివాహకానికి తరలిస్తే జీడబ్ల్యూడీటీ అవార్డు ప్రకారం.. 142145 రేషియో ప్రకారం హక్కులు సంక్రమిస్తాయని హరీష్‌రావు తెలిపారు. 14కర్ణాటకకు, 21 మహారాష్ట్రకు, 45 తెలంగాణకు సంక్రమిస్తాయని వివరించారు. పోలవరం విషయంలో అవార్డు పాసైందని వెల్లడించారు. 80 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు తీసుకెళ్తే ఇవే హక్కులు సంక్రమిస్తాయని స్పష్టం చేశారు. అందుకే ఇప్పుడు బనకచర్ల కాదు.. నల్లమలసాగర్ అని చంద్రబాబు అంటున్నారని తెలిపారు. కృష్ణాలో కలిస్తే ట్రిబ్యునల్ అవార్డు ఉందని ఒక ఫేజ్ తగ్గించి, గోదావరి నల్లమల సాగర్ అని రెండో ప్రయత్నం మొదలుపెట్టారని చెప్పారు.

### గోదావరి, కావేరి అంశం తెరపైకి..

గోదావరిలో మిగులు జలాలే లేవని హరీష్‌రావు స్పష్టం చేశారు. మిగులు జలాలపై గతంలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని కేంద్రమే స్పష్టం చేసిందని వెల్లడించారు. అందుకే ఇప్పుడు మూడో ప్లాన్ అమలుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే గోదావరికావేరి ఇంటర్ లింకింగ్‌ను ముందుకు తెచ్చారని తెలిపారు. 2014 నుంచి గోదావరి కావేరి అంశం తెరపైకి వచ్చిందన్నారు. మా రాష్ట్ర అవసరాలు తీరిన తర్వాతే ఇంటర్ లింకింగ్ చేపట్టాలని అప్పుడు తాము సూచించామని తెలిపారు. 9,968 టీఎంసీల టీఏసీ క్లియర్ అయినంకనే ఇంటర్ లింకింగ్ చేయాలని చెప్పామని అన్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజీ ద్వారా ఇంటర్ లింకింగ్‌కు ఉపయోగించాలని చెప్పామన్నారు. కానీ పోలవరం నల్లమలసాగర్‌కావేరి ద్వారా కుట్ర జరుగుతుందని తెలిపారు.

### అన్యాయం చేయడమే..

తెలంగాణకు అన్యాయం జరిగేలా మూడో ప్రయత్నం చేస్తున్నారని హరీష్‌రావు తెలిపారు. తెలంగాణ భూభాగం టచ్ కాకుండా గోదావరి నీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మళ్లీ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసే కుట్రకు తెరలేపారని అగ్రహం వ్యక్తం చేశారు. రూపాయి ఖర్చు లేకుండా జాతీయ ప్రాజెక్టు కింద నిర్మించుకునే యత్నం చేస్తున్నారని అన్నారు. సమ్మక్క సాగర్ 47టీఎంసీలు కూడా మనం వదులుకోవాలని అంటున్నారని.. దీనికి డూడూ బసవన్నల లెక్క సీఎం రేవంత్ రెడ్డి తలూపుతున్నారని మండిపడ్డారు.

### ఇంటర్ లింకింగ్ రివర్స్ ప్రాజెక్టులపై సూచన..

2015 జనవరి 6వ తేదీన నిర్వహించిన సమావేశానికి నీటిపారుదల శాఖ మంత్రిగా హాజరయ్యానని హరీశ్‌రావు తెలిపారు. మాకు 1050 టీఎంసీల అవసరం ఉంది. మా అవసరాలు తీరినంకనే ఇంటర్ లింకింగ్ రివర్స్ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించామని పేర్కొన్నారు. ఇచ్చంపల్లి నుంచి నాగార్జునసాగర్‌కు లింక్ చేసేందుకు నాటి కర్ణాటక మంత్రి డీకే శివకుమార్, ఏపీ మంత్రి దేవినేని ఉమ ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లకు అనుమతి ఇవ్వాలని కేంద్రం చెప్పిందని అన్నారు. సమ్మక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్‌కు అడ్డగోలుగా భూసేకరణ చేయొద్దని చెప్పామన్నారు. తక్కువ భూమి తీసుకున్న మంచి పరిహారం ఇస్తామని కేంద్రం చెప్పిందని అన్నారు.పోలవరం నుంచి కావేరి లింక్ పెడితే తెలంగాణకు అన్యాయం కాదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఎందుకు నోరు తెరవడం లేదని మండిపడ్డారు. బనకచర్లకు అనుమతిస్తే పాలమూరుకు ఎన్‌వోసీ ఇవ్వాలని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. దీనివల్ల పాలమూరు జిల్లాకు ,గోదావరికి నష్టమే అని స్పష్టం చేశారు.

# బాబు కళ్లల్లో ఆనందం కోసమే

- తెలంగాణకు రేవంత్ ద్రోహం
- సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ నేత హరీష్‌రావు ధ్వజం

ఏపీ సీఎం చంద్రబాబు కళ్లలో ఆనందం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. "నీ గురువు కోసం తెలంగాణకు ద్రోహం చేస్తున్నావు" అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ మండిపడ్డారు. మమ్మల్ని తిడితే పడతాం కానీ.. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు ఆదివారం మీడియాతో మాట్లాడారు. తిడితే మేం పడతాం.. కానీ ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. తెలంగాణకు అన్యాయం జరిగితే ఊరుకోమని తెలిపారు. గతంలో కృష్ణా, ఇప్పుడు గోదావరి నది నీటి విషయంలో తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. గోదావరికి పూర్తిగా నీటిని మళ్లించి తెలంగాణకు ద్రోహం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఏపీ కుట్రలను ప్రశ్నించకుండా కాంగ్రెస్ నాయకులు సైలెంట్‌గా ఉంటున్నారని అన్నారు. బనకచర్ల విషయంలో ప్రశ్నించింది బీఆర్ఎస్‌నే అని స్పష్టం చేశారు. మిగులు జలాలు లేనప్పుడు ప్రాజెక్టులు ఎలా కడతారని ప్రశ్నించామని తెలిపారు. ఇప్పుడు గోదావరి-నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు అని అంటున్నారని పేర్కొన్నారు. పోలవరం నుంచి గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించాలని చూస్తున్నారని అన్నారు. పోలవరం నుంచి మళ్లిస్తే తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. మా నీళ్లు మాకు ఇవ్వడానికి కొత్త డ్రామాలా అని మండిపడ్డారు.

## నీటి హక్కులపై సోయిలేదు..



రాష్ట్ర నీటిహక్కులపై రేవంత్ ప్రభుత్వానికి సోయి లేదని హరీష్‌రావు విమర్శించారు. చేతగాని ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఒక్క ప్రాజెక్టుకైనా క్లియరెన్స్ తెచ్చారా అని ప్రశ్నించారు. 139 టీఎంసీలకు అనుమతులు వస్తాయా అని నిలదీశారు. పోలవరంకావేరి లింక్ అయ్యాక.. గోదావరి మీద తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇస్తారా అని ప్రశ్నించారు. ఫస్ట్ 968 టీఎంసీలకు అనుమతులు ఇచ్చాకే ఇంటర్ లింక్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ లింక్ చేసిన నీళ్లలో నగం తెలంగాణకు ఇవ్వాలన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. 139టీఎంసీలకు గోదావరిలో సీడబ్ల్యూసీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గోదావరిలో 213 టీసీఎంసీలు నీళ్లు మనకు బొక్కపడతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు అనుమతి జరిగితే గోదావరిలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోరు..కానీ ఏపీ ప్రయోజనాలు పట్టించుకుంటారా అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.



# అభినందన్ శ్రీజ గార్ల వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శివకుమార్,







వాస్తవ తెలంగాణ మేడ్చల్ న్యూస్: మల్లికార్జున్ నగర్ బృందావన్ కాలనీ వద్ద అభినందన్ శ్రీజ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం రోజున వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేయించి అనంతరం నిత్యం తన వంతు సేవలను అందిస్తున్న ఆదర్శ దంపతులు, మునుముందు అలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటునము. కార్యక్రమంలో అరుణ, అనుష, చంద్రశేఖర్, వినయ్ కుమార్, సౌమ్యరంజన్ దాన్, అక్షయ్ కుమార్, తిగ్గుల కృష్ణరెడ్డి, మైపాల్, విశ్వజిత్, సురేష్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA
State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794